కథ

# సమ్‌థింగ్

## లేడీస్ హాస్టల్!

## పూలకు నోళ్ళొచ్చి గోల చేస్ ్తూ, పరుగెత్తుతూ, పకపకలాడుతూ, తుళ్ళిపడుతూ రకరకాల రంగ ులతో హడావిడిగా అటూ ఇటూ తిరుగుతూ వుంటే వనమెలా వుంట ుదో అలా వుందక్కడ!

వరండాలో కూర్చుని కబుర్లు చెప్పు ంటూ కొందరూ, లాన్‌లో, రూమ్‌లో బోర్లాపడుకుని  ముప కుంటూ, రాసుకుంటూ మరికొందరు, టేప్ ్లోగా పెట్టుకుని పాప్‌కనుగుణంగా జుట్టు వదిలేసి వ  మెలి కలు తిరుగుతూ ఇంకొందరు. ''జాకీచాన్  ాడూ వెంటనే దూకేస్తాడు అమాంతం'' అని సినిమా  ుర్లు చెప్పుకుంటూ కొందరు. తలస్నానం చేసి చిక  తీసుకుంటూ ఇంకొందరు. ఉతికిన బట్టలు ఆరేస్తూ కొందరు, అసలం దరూ ఏదో ఒకటి చేస్తూనే వున్నారు. చలనానికి చైతన్యానికి అది స్రవంతిలా వుంది. అయితే ఒకే ఒక అమ్మాయి ఎవ్వరితోనూ మాట్లాడకుండా, ఏ పనీ చేయకుండా ఎటో చూస్తూ ఎవరిలోనూ కలవకుండా విడిగా కూర్చునుంది. మౌనంగా స్థబ్దంగా భూభారాన్ని మోస్తున్నట్టుగా వయసుకు మించిన వి  ప్రవర్తన.

''ఏయ్! బ్రాసరీ హుక్ పెట్టవే'' వెనక్కి తి  అడిగింది ఉమ.

''ఉండవే చుడీదార్ దారం అందక ేనేడుస్తుంటే'' అంది శిరీష.

''ఇప్పుడు చుడీదార్ వేసుకోపోతే  పలేం అంటుకుపోవు. పైదుంది కదా! కిందది విప్పే  తీరిగ్గా ఎక్కించుకుందువుగానీ ముందు బ్రాసరీ హు  ెట్టు'' దబాయించింది ఉమ.

''అదేమిటే! దాని చుడీదార్ వదిలేసి  బ్రాసరీ హుక్ కోసం దబాయిస్తావు! నువ్వే అది తీ ారేయ్ పీడ పోతుంది. అసలు హుక్ పెట్టుకోవడం  ుదానివి ఎందుకే అది వేసుకోవడం...'' అంది  ప్పుతూ కల్పన.

''పెద్ద చెప్పొచ్చావ్‌లే! ఐ షేడ్స్ లిప్స్‌కు  లిప్‌స్టిక్ ఛీక్స్‌కూ రాసుకునే కంగాళీ మొహం స  ్సనూ'' అంది ఉమ. ఆ మాటకు చేతిలో వున్న దిం  విసిరేసింది కల్పన. దువ్వెన విసిరికొట్టింది ఉమ.

''అబ్బబ్బ. మీరిద్దరూ అలా పందెం ేడిపుంజుల్లా తన్నుకుంటారెందుకూ? రా! హుక్ ె  ్తాను'' అని బ్రాసరీ అడ్జస్ట్ చేస్తూ ''అయినా ఇన్ని  ుతావు. నీ కరెక్ట్ నెంబరు నువ్వెన్నాళ్ళకు తెలుసుకుం  వే! ఇదీ కుదరలేదు'' అంది హుక్ పెట్టేందుకు ె ప్పలు పడుతూ.

''షాప్‌లో బ్రాసరీల దగ్గర మొగాళ్ళుం  బోల్డు ఇబ్బందే. నెంబరెంత అనగానే చిరాకెత్తి ఏ  ి చెప్పేస్తాను. ఇక్కడకొచ్చి చూసుకుంటే సరిపోయి చావదు'' అంది విసుక్కుంటూ ఉమ.

''మొగాళ్ళను చూసి ఇబ్బంది పడతావ్. మరి నా మీద ఎగురుతావేం? నాకూ మొగాళ్ళకి ఏమిటే తేడా? నాకు జడుంది. వాళ్ళకు మీసాలుంటాయి. అంతేగా!'' అంది రేష్మా.

''థాంక్స్! ఆడాళ్ళకీ మొగాళ్ళకూ వున్న గొప్ప తేడా కనిపెట్టావ్! నీకేదైనా అవార్డివ్వొచ్చు. నువ్వు పదమ్మా! నీకు మాట్లాడ్డం రాదులే'' వెక్కిరించింది కల్పన.

''మీ పోట్లాట సర్లే. ఇంతకీ ప్రవీణ ఏదే?'' అడిగింది శిరీష.

> తెలుగులోనా ఇంగ్లీష్‌లోనా అని వాదించుకుని, తెలుగులో అయితేనే సెంటిమెంట్‌గా వుంటుందని డిసైడ్ చేశారు. చివరకు ఆ పని పూర్తికావడానికి రెండు రోజుల టైమూ, యాభై కాగితాలు పట్టాయి. అనుభవం లేని పని వాళ్ళకది. అల్లరి, చదువు, ఏదో ఫ్యాషన్సేకాని ఇలాంటి విషయాల్లోకి దూకలేదింకా ఎవ్వరూ!

''అదా! ఎక్కడో ఎటో చూస్తూ, ఏదో ఆలోచిస్తూ మౌనంగా, దిగులుగా దిక్కుల్లో చుక్కలు లెక్కపెడుతూ వుంటుంది'' చెప్పింది రేష్మా.

''అవునూ! అదెప్పుడూ ఎందుకే అలా వుంటుంది. హాస్టల్ మేట్స్ అందరితో కలిసిమెలిసి వుండకపోయినా రూమ్‌మేట్స్‌మి మనతో అయినా కలవొచ్చుగా!'' అంది కల్పన.

''తను పల్లెటూరు నుంచి వచ్చింది కదే! మన సిటీ వెదర్‌కు కొంచెం బెరుకేమో!'' అంది శిరీష.

''షటప్! బెరుకనేది రోజులు, వారాలు, నెలలూ వుంటుందిగానీ డిగ్రీ ఫైనల్‌కొచ్చినా అలాగే వుంటుందా? నేను గమనించా. నాతో రెండుమూడుసార్లు 'నేనంతగా బావుండను కదా! కొంచెం నలుపూ, చట్టిముక్కునూ' అని అడిగింది. పాపం ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సేమో!'' అంది ఉమ.

''తనకసలు తనపైనే శ్రద్ధ వుండదే! నెలకు రెండు సార్లు కూడా తలస్నానం చేయదు. ఎప్పుడూ జిడ్డు మొహం. 24 గంటల్లో ఒక్కక్షణం కూడా నవ్వదు. ఎప్పుడూ ఏదో చదువుతున్నట్టుంటుంది. అయినా మార్కులు రావు. ఏమిటో నాకీ క్యారెక్టర్ అర్థం కాలేదే!'' అంది కల్పన.

''అబ్బో! నీ మొహానికేదో అన్ని క్యారెక్టర్లూ అర్థమైనట్టు. మొన్నామధ్య నాలుగో రూమ్‌లో అమ్మాయి ఏడ్చి ఏడ్చి కళ్ళుబ్బిపోయాయి. ఏం జరిగిందో పాపం. 'ఒక్క చోట వున్న వాళ్ళం పలకరించకపోతే ఎలా?' అని మమ్మల్ని తీసుకెళ్ళి సీను పెట్టావ్. మనం ఓదార్చే లెవెల్లో మాట్లాడేసరికి ఆ అమ్మాయి మనల్ని చూసి పడీ పడీ నవ్వి 'నేనేమీ ఏడ్వడం లేదు. అనవసరంగా ఓదార్చకండి. 'అండర్ ఐ క్రీమ్ రాసుకున్నాను' అని చెప్తే సిగ్గుపడి పరువు పోయి చచ్చాం గుర్తుందా?'' అంది ఉమ.

''మీరిలాగే తన్నుకోండే! నేను నోట్స్ రాసుకోవాలి. లాన్‌లోకి పోతా'' లేచింది రేష్మా.

''ఏయ్! వుండు వుండు. ఒక ఆలోచనొచ్చింది. ఎక్కడో చదివా. ఎవరైనా మనల్ని ప్రేమిస్తున్నారని తెలిస్తే మన మీద మనకు నమ్మకం పెరిగి, కాన్ఫిడెన్స్ కలిగి, ఆత్మవిశ్వాసం కలిగి ఆనందంగా వుంటామట. ఆ ఆనందం వల్ల చలాకీగా వుండటమే కాదు, జీవితాన్ని ఛాలెంజ్‌గా తీసుకుంటామట! మనకు మనపై విశ్వాసం పెరిగి లేని కొత్త అందం వస్తుందట. ఏదైనా అవలీలగా సాధించేయొచ్చట. అసలు జీవితంలో రొటీనిటీ పోయి న్యూ థాట్స్. న్యూ లైఫ్ స్టయిల్ వచ్చేస్తుందట. అసలు మనని మనమే గుర్తుపట్టనంతగా మారిపోతామట'' చెప్పింది శిరీష.

''ఇంతకీ ఎవరు ప్రేమించాలే ఆడా? మగా?'' అడిగింది ఉమ.

''తంతానే నిన్ను. ఆడా ఆడా ప్రేమించుకుంటే రాంగ్ మీనింగ్ వస్తుందే! ఆడా మగా ప్రేమించుకోవాలి. అదీ స్వచ్ఛంగా'' చెప్పింది కల్పన.

''నన్నెవరయినా ప్రేమిస్తే బావుండ్ను. ఎంచక్కా లైఫ్ స్టయిలే మారిపోతుంది'' అంది ఉమ.

''ఈ స్టయిల్‌కే ఛస్తున్నారు బీట్లు కొట్టలేక. ఇంకెందుకే మరీ పిచ్చోళ్ళను చేయడం! నన్ను ప్రేమిస్తే బావుండ్ను ఎవరైనా'' అంది కల్పన.

''నిన్నా! నిన్ను ప్రేమించినవాడు ప్రాణాలతో



వుంటాడనేనా? యాసిడ్ బాటిల్‌లా కా యవ్వా వాడ్ని–పిక్‌నిక్ అని, ఫైవ్‌స్టార్ హోటల్స్ అ ఫ్యాన్సీ డ్రెస్సులని! మటాష్! ఎవడో పాపం!'' వెక ంచింది ఉమ.

''నోరు మూయండే! మీ గురించి కాద నేననేది, ప్రవీణ గురించి'' అంది శిరీష.

''నీ మొహంలే! ఆ జిడ్డు మొహాన్ని ఎ ం ప్రేమిస్తారే?'' అడిగింది ఉమ.

''మనం'' అంది శిరీష.

''రాంగ్ మీనింగ్ అంటుంది కదే ఇది'' అంది ఉమ.

''మనం ఆడగా ప్రేమించం. మగవాడిగా ప్రేమిస్తాం'' చెప్పింది శిరీష.

''అంటే మీసాలు పెట్టుకునా!'' అడిగిండ ఉమ.

శ్రీలత

''కాదు బ్రాసరీలు మానేసి. మొహం చూడు'' తిట్టింది కల్పన.

''ఏయ్ మీరంతా ఇలా రండి'' అని పిలిచి ఏదో చెప్పింది శిరీష.

''నేను రాస్తా! నేను రాస్తా!'' అంది కల్పన.

''నీ మొహంలే! నువ్వు రాస్తే జీవితం మీద విరక్తి పుట్టి సన్యాసం పుచ్చుకోవటం ఖాయం'' అంది ఉమ.

''నువ్వు రాస్తే అమాంతం మీదపడి వాటేసుకుం

టుంది. తిక్క కుదుర్తుంది'' అంది కల్పన.

''ఛ! నోర్మూయండే! అందరం కలిసి ౦ ్తాం!'' అంది శిరీష.

తెలుగులోనా ఇంగ్లీష్‌లోనా అని వాదిం ుకుని, తెలుగులో అయితేనే సెంటిమెంట్‌గా వుం ుందని డిసైడ్ చేశారు. చివరకు ఆ పని పూర్తికావడాని ెండు రోజుల టైమూ, యాభై కాగితాలు పట్టాయి అను భవం లేని పని వాళ్ళకది. అల్లరి, చదువు, ఏ ఫ్యాష న్సేకాని ఇలాంటి విషయాల్లోకి దూకలేదింకా ్యరూ!

క్లాసు టైమైందని హడావిడిగా రెడీ అవు న్నారు ముగ్గురూ. అప్పుడే కంప్యూటర్ క్లాస్‌కెళ్ళొచ్చా నిదా నంగా తీరిగ్గా ఏదో ఇంట్రస్ట్ లేనట్టు. ఏదో డ్యూ చేస్తు న్నట్టు బయలుదేరుతోంది ప్రవీణ. సైకిల్స్ బ ుటకు తీస్తూ ''ఏయ్! ప్రవీణకేదో ఉత్తరం వచ్చిం కదా! ఇచ్చారా?'' అంది శిరీష.

''అయ్యో! మరచిపోయాను. ప్రవీణా! ీ ఇంటి నుంచేమో ఉత్తరం వచ్చింది. టేబుల్ మీద ుట్టాం చూడు. ఎవరైనా వస్తుంటే కారప్పూస తెమ్మని ుయి'' అంది కల్పన.

''షటప్! టేబుల్ మీద కాదు, బుక్స్ రాక్ తిండి పోతూ!'' అని సవరించింది ఉమ.

''ఆ..ఆ..బుక్స్‌రాక్‌లో'' అన్నారిద్దరూ. ుడావి డిగా వెళ్ళిపోయారు కాలేజ్‌కు కన్నుకొట్టు ుటూ, నవ్వుకుంటూ.

గబగబా వెళ్ళి కవరు చూసింది ప్రవీ అది గులాబీ రంగులో వుంది.

కవరు చించగానే సంపెంగలు, విరజాజు ు కల సిన పరిమళం ఊపిరిలో చేరింది. హాయిగా నిపిం చింది. లోపల గులాబీ రంగు పేపర్ మీద ఆ ుచ్చని అక్షరాలు పచ్చలు పేర్చినట్టు, చిగురాకుల చి కులు రాలినట్టు! చదివేందుకు మొదలుపెట్టింది.

నా అభిరుచులూ ఆలోచనలతో ఏకీకృతం ుందిన ప్రియాతి ప్రియమైన మీకు...


మీరంటే ఇష్టం అని చెప్పలేను. ఎందుకం మీపై నాకున్న భావానికి ఆ వాక్యం సరిపోదు. ప్రా అనీ అనలేను. అది అశాశ్వతం కనుక. ప్రేమ పే పెట్ట లేను. అది గుడ్డిది కనుక. ఇష్టానికీ, ప్ర ునికీ, ప్రేమకూ అందని పదం దొరకడం లేదు. అందుకే మీరంటే నాకు 'సమ్‌థింగ్' అంటాను. సరేనా?

ఆ సమ్‌థింగ్ ఏవిటో మొత్తం ఉత్తరం చదివి మీరే పేరు పెట్టుకోండి. మిమ్మల్ని మొట్టమొదటిసారి కాలేజి క్యాంపస్‌లో చూసినప్పటి నుంచి మీవాడ్ని అయిపో యాను. ఆ విషయం రాయడానికి ఇన్నాళ్ళు పట్టింది. ఎందుకంటే నేనూ మీలా లోన్లీగా నాలో నేను వుంటాను. ఏదీ బయటకు చెప్పను, అచ్చం మీలానే. అందుకే మీరు నాకు నచ్చారు. మీరు పరి చయం అయ్యాక అమ్మాయిలు అలంకరించుకున్నాక అద్దంలో చూసుకున్నన్ని సార్లు నేను గడియారం వైపు చూస్తున్నాను. ఎప్పుడు కాలేజ్ టైమవుతుందా? ఎప్పుడు మిమ్మల్ని చూస్తానా అని.

మీలో నాకు నచ్చిన అత్యంత ముఖ్య విశేషం చెప్పనా? మీ మౌనం. మీరు మౌనంగా వుంటారు. కానీ మీ కళ్ళు భలే కబుర్లు చెబుతాయండోయ్!

మీ ఛామనఛాయ నాకూ చాలా ఇష్టం. మీ పొడ వైన జడ చాలా బావుంటుంది. కానీ నూనె వల్ల అను కుంటా దాని అందం కొంచెం తగ్గింది. మీరు తల స్నానం చేసి అలా శిరోజాలు గాలికి వదిలేసి నిలు చుంటే ఎంత బావుంటుందో! చూడాలనిపిస్తుందలా! మీకు లంగా ఓణీలు చాలా బావుంటాయి. జాకెట్‌కు వోణీకీ మధ్య కనీకనిపించని మీ నడుం ఊయల తూగులా వుంటుంది. ఎంత చిన్నదండీ మీ నడుం. ఎలా మోస్తుందో పాపం మిమ్మల్ని, మీ బరువునీ! మీకు చుడీదార్లు ఇంకా బావుంటాయి. కావాలంటే ఓసారి వేసుకుని మిమ్మల్ని మీరు కనీసం పదిసార్లు అద్దంలో చూసుకోండి అన్ని యాంగిల్స్‌లో. నేనబద్ధం చెప్పలే దని మీరే ఒప్పేసుకుంటారు.

ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ వుంటారెందుకండీ! ఎన్ని సమస్యలున్నా, ఏ లోతైన భావనలు బాధిస్తున్నా నవ్వడం తెలిసిన జీవి మనిషే కదండీ! మీరు అప్పుడ ప్పుడూ నవ్వితేనే నా గుండె లయ తప్పుతుంది. ఎప్పుడూ నవ్వు మొహంతో వున్నారనుకోండి. ఇక నా గుండెకు లయే వుండదు. కోటేరు ముక్కు బావుం టుందని ఎందుకంటారోనండీ! నాకు మాత్రం కొంచెం 'నొక్కిన' ముక్కే ఇష్టం. ఆ ముక్కుకు ముక్కుపుడక పెట్టారే అనుకోండి అందమే చిన్నబుచ్చుకుంటుంది మిమ్మల్ని చూసి. నమ్మండి. నేనసలు మంచి మార్కులు ఎందుకు తెచ్చుకుంటానో తెలుసాండీ! ఎక్కువ మార్కులు వచ్చినప్పుడల్లా ఆ మార్కులు మీకు చూపించి మీ మెప్పుపొందాలని. కానీ నాకంటే తక్కువ మార్కులు వచ్చాయని మీరు చిన్నబుచ్చుకుంటారని చూపించను. మీరు నాతో పోటీ పడ్డారనుకోండి. ఇక మనిద్దరికీ సాటి ఎవరూ వుండరు. నమ్మరా నామాట. నిజంగా మీ లేత పెదాల మీద ఒట్టు.




రేపు కాలేజీలో నాకోసం వెతక్కండి. నేను **దొరకను**. కానీ మిమ్మల్ని మాత్రం చూస్తూనే, గమనిస్తూనే వుంటా. ఏదో ఒకరోజు నా అంతట నేను వచ్చి పరి చయం చేసుకుంటా. అంతవరకూ నన్ను పట్టుకునే ప్రయత్నం చేయకండేం! రేపు ఏ డ్రస్‌లో వస్తారో నాకు తెలుసు. చుడీదార్‌లో! ఎలా వస్తారో కూడా తెలుసు, నవ్వు మొహంతో తుళ్ళిపడుతూ! ఈసారి యూనిట్ టెస్ట్‌లో మీ మార్క్స్ ముందుగానే తెలుసు. నాకంటే రెండెక్కువ! వుంటాను మరి. ఎక్కడా అంటే...మీ కళ్ళల్లో, గుండెల్లో, నవ్వుల్లో, మార్కుల్లో...బై...

-మీ 'సమ్‌థింగ్'

★★★

కల్పన, రేష్మా, శిరీష అందరూ లోపలికొచ్చి ప్రపం చపు ఆరో వింత చూస్తున్నట్టుగా 'వావ్' అని అలా చూస్తుండిపోయారు. ప్రవీణ తలారా స్నానంచేసి, హెయిర్ వదిలేసి వుంది. కల్పనది పింక్ చుడీదార్ వేసుకుని, పింక్ హెయిర్ క్లిప్ పెట్టుకుంది. నెయిల్ పాలీష్ వేసుకుంది. లైట్‌గా ఫేస్‌కు కేక్ పెట్టింది. ఐబ్రోస్ షేప్ చేసుకుంది. నేచురల్ లిప్ షైనర్ వేసు కుంది. మైల్డ్‌గా స్ప్రే స్మెల్.

వీళ్ళందరినీ చూడగానే ''హాయ్ ఎవ్రీబడీ! ఈవె నింగ్ అలా బయటకెళ్దామా! కొంచెం షాపింగ్ చేయాలి'' అంది హుషారుగా నవ్వుతూ.

''ఆ...నువ్వేనా? ఎంత బావున్నావు?'' మెచ్చు కుంది కల్పన.

''ఏంటీ షాపింగ్‌కా? నువ్వా? మాతోనా?'' అడి గింది ఆశ్చర్యంగా ఉమ.

''మౌనవ్రతం వదిలి మాట్లాడ్డం ఎప్పుడు మొదలె ట్టావే'' అడిగింది ఆనందంగా రేష్మా.

''అరె! నీకు నవ్వడం కూడా వచ్చా?'' అంది శిరీష.

''ఇన్ని ప్రశ్నలా ఒక్కసారే! ఏం నాకేం రాదనా? నాలో వున్నవేంటో, వుండాల్సినవేంటో తెలిసిపోయింది ఈరోజే. ఇక ఎప్పుడూ ఇలాగే వుంటా! గెట్ రెడీ! బజా రుకెళ్ళి కొన్ని రబ్బర్‌బాండ్స్, క్లిప్స్, కాస్మెటిక్స్ తెచ్చుకో వాలి. వచ్చాక చాలా సేపు చదూకోవాలి కూడా. ఈసారి మార్కులు ఎక్కువ తెచ్చుకోవాలి. కమాన్ యార్, ఏంటంత లేజీనెస్ చెబుతాంటే ఖూడా'' అని అందర్నీ తొందర పెట్టింది ప్రవీణ.

''ఏవిటేవిటీ! మాది లేజీనెస్సా!'' అంటూ నలుగురూ ఒకేసారి నోరెళ్ళబె ట్టారు.

ప్రవీణ అటు తిరగ్గానే ఒకరికొకరు కంగ్రాట్స్ చెప్పుకున్నారు.

'జిగ్ జాగ్ జిగ్‌జాగ్' అంటూ అర చేతులు సాచి ఒకరికొకరు చప్పట్లు కొట్టుకున్నారు.

★